గ్రూప్స్ ఉచిత కోచింగ్ నిర్వీర్యం

- ఓయూలో నిర్వహణకు నిధులివ్వని కాంగ్రెస్ ప్రభుత్వం
- కేసీఆర్ హయాంలో వర్సిటీలలో ఉచిత కోచింగ్ కేంద్రాల ప్రారంభం
- నిరుపేద నిరుద్యోగ అభ్యర్థులను పట్టించుకోని రేవంత్ సర్కారు
- ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం లేదంటున్న వర్సిటీ అధికారులు
- అంతంతమాత్రంగానే సివిల్ సర్వీసెస్ కోచింగ్

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ) : ఉస్మానియా యూనివర్సిటీలోని గ్రూప్-1, గ్రూప్-2 ఉచిత శిక్షణ కోచింగ్‌ను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నది. దీంతో నిరుపేద నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో సివిల్ సర్వీసెస్‌తో పాటు గ్రూప్-1, గ్రూప్-2 అభ్యర్థులకు ఓయూతో కేయూ, ఎంజీయూ, శాతవాహన వంటి పలు ప్రభుత్వ యూనివర్సిటీలలో ఉచిత కోచింగ్ విధానాన్ని గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. నిరుపేద అభ్యర్థులు సివిల్ సర్వీసులతో పాటు గ్రూప్స్ ఉద్యోగాలు సాధించే విధంగా ఈ ఉచిత కోచింగ్ విధానాన్ని తీసుకొచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉచిత కోచింగ్‌ను ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దాదాపు 2000 మంది అభ్యర్థుల సామర్థ్యంతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ కోచింగ్ నిర్వహణపై ప్రభుత్వం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఫలితంగా నిధులు, సౌకర్యాల లేమితో 200 మంది అభ్యర్థులకు మాత్రమే శిక్షణ ఇస్తున్నారు. వీరిలో ఓయూకు చెందిన వారు 100 మంది కాగా, మిగిలిన వందమంది బీసీ స్టడీ సర్కిల్‌కు చెందినవారు ఉన్నారు. ఈ వందమంది అభ్యర్థులను కూడా మెరిట్ ఆధారంగా ఎంపిక చేసినట్టు సంబంధిత అధికారులు చెప్తున్నారు.

అంతంత మాత్రంగానే సివిల్ సర్వీసెస్ కోచింగ్

ఈ ఉచిత కోచింగ్ కేంద్రాన్ని ఆనాటి ప్రభుత్వం ప్రారంభించడంతోపాటు అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చింది. ఆ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకొచ్చి, ఉచిత కోచింగ్ విధానానికి మంగళం పాడింది. పైగా సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూడా నామమాత్రంగానే నడుస్తున్నది. ఈ కోచింగ్ కేంద్రంలో అర్థమేటిక్, రీజనింగ్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి సబ్జెక్టులకు మాత్రమే ఉచితంగా బోధిస్తున్నారు. మిగితా సబ్జెక్టులు గాలికొదిలేశారు. మళ్లీ సివిల్స్ అభ్యర్థులు వేలాది రూపాయలు వెచ్చించి.. ప్రైవేటు కోచింగ్ కేంద్రాలను ఆశ్రయించక తప్పడం లేదు. డబ్బులు లేని వారు ఇంట్లోనే సొంతంగా చదువుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ఆర్థిక స్థోమత లేని వాళ్ల మాత్రమే ఉచిత కోచింగ్ ఆశ్రయిస్తున్నారన్న అంశాన్ని అధికారులు సర్వత్రా విస్మరిస్తున్నారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రూప్స్ ఉచిత కోచింగ్‌కు నిధుల కొరత

సివిల్ సర్వీసెస్ అభ్యర్థులతో పాటు గ్రూప్-1, గ్రూప్-2 వరకు అన్ని రకాల ఉద్యోగ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమే. కాని, ప్రస్తుతం ఉచిత కోచింగ్ కేంద్రాన్ని నడిపించడానికి నిధుల కొరత తీవ్రంగా వేధిస్తున్నది. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే.. సివిల్స్‌తో పాటు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3తో పాటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పోలీసు వంటి అన్ని రకాల క్యాటగిరీ పోస్టులకు ఉచిత కోచింగ్‌ను అందుబాటులోకి తెస్తాం.

- ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్

పరీక్షాకేంద్రం వద్ద విద్యార్థుల సందడి (ఫైల్)

టెన్త్ పేపర్ లీక్!

మొదటిపేజీ తరువాయి...

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లోని సెంటర్ కేంద్రంగా మాస్ కాపీయింగ్ జరిగినట్టు సమాచారం. పదో తరగతి విద్యార్థులకు మంగళవారం హిందీ పేపర్ పరీక్ష నిర్వహించారు. ఉట్నూర్ జడ్పీహెచ్ఎస్ పరీక్షాకేంద్రం నుంచి కొంతమంది సిబ్బంది ప్రశ్నపత్రంలోని ప్రశ్నలను తెల్లకాగితంపై రాసుకొని బయటికి తీసుకొచ్చారు. సంబంధిత సబ్జెక్టు టీచర్ ఒకరు తన ఇంటి వద్ద వాటికి ఆన్సర్లు రాసిచ్చి, విద్యార్థులకు చేరవేశారని తెలుస్తున్నది. వీడియోలో కనిపిస్తున్న ఆ టీచర్ మైనార్టీ గురుకుల ఉపాధ్యాయుడని విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఈ ఆడియోకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్టర్ తెప్పించుకున్నారని, తదుపరి చర్యలు తీసుకుంటారని స్థానిక విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఈ సంఘటనపై ఆరా తీసేందుకు, వివరణ కోరేందుకు 'నమస్తే తెలంగాణ' ప్రతినిధి ప్రయత్నించగా.. ఆదిలాబాద్ డీఈవోతోపాటు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు ఫోన్ ఎత్తలేదు. ఈ ఘటన మంగళవారం జరగగా బుధవారం వరకు ఎస్సెస్సీ బోర్డు నుంచి కూడా వివరణ వెలువడలేదు. బోర్డుకు చెందిన ఒక అధికారి ఫోన్‌లో మాట్లాడుతూ.. ఉట్నూర్‌లో పరీక్షాకేంద్రం పైకప్పు కూలి విద్యార్థి గాయపడ్డ ఘటన తప్ప ఆడియో, వీడియోలు బయటకొచ్చిన విషయం తనకు తెలియదని.. కనీస సమాచారంలేదని చెప్పారు. సోషల్ మీడియాలో వైరల్‌కావడంపై స్థానిక పోలీసులను ఆరా తీయగా, తమకు ఈ విషయంలో ఫిర్యాదు అందలేదని, విద్యాశాఖ అంతా చూసుకుంటుందని పేర్కొన్నారు.

ఫలితమివ్వని సీఎం హెచ్చరికలు

విద్యాశాఖ తన వద్దనే ఉన్నదని, పేపర్ లీకేజీలతో ప్రభుత్వాలు పడిపోయిన సందర్భాలు ఉన్నాయని, కాబట్టి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన హెచ్చరికలను క్షేత్రస్థాయి సిబ్బంది అంత సీరియస్‌గా తీసుకోవడం లేదనడానికి తాజా ఆడియో, వీడియోలే నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఘటన పూర్వాపరాలు బయటికొస్తే ఎవరి మీద వేటు పడుతుందో? ఎవరిపై చర్యలు తీసుకుంటారో? అన్న టెన్షన్ ఉన్నతాధికారులను పీడిస్తున్నది.

సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన ఉర్దూ సంభాషణ సారాంశం

పని అయిపోయిందా?
అయిపోయింది సార్. మీరు కేర్‌ఫుల్‌గా ఉండమని చెప్పారుకదా.. కేర్‌ఫుల్‌గానే ఉన్న.
క్వశ్చన్ పేపర్ దొరికిందా?
దొరికింది సార్.
ఎక్కడ దొరికింది?
పేపర్ కొంచెం లేట్‌గా చేతికొచ్చింది. జవాబులు లోపలికి పంపించాం.
క్వశ్చన్ పేపర్ ఎట్లా బయటికొచ్చింది?
రాసుకుని తీసుకొచ్చాం. లాంగ్ క్వశ్చన్లు, షార్ట్ క్వశ్చన్లు రాసుకుని తీసుకొచ్చాం.
ఏ సెంటర్ నుంచి పేపర్ తీసుకొచ్చారు?
జడ్పీ సెంటర్ నుంచి.
అచ్చా.. అచ్చా..
రాసి పంపించాం. అలమ్ దుల్లా.
దాదాపు అంతా లోపలికి పంపించాం.
స్టూడెంట్స్ అంతా రాసుకున్నారా?
అలమ్ దుల్లా.. విద్యార్థులందరికీ అర్థం చేయించాం.
మొత్తం రాశారా?
మొత్తం రాశారు. కొన్ని పార్ట్-బీలో తెలిసిన పేరాగ్రాఫ్స్ వారే రాసుకున్నారు.
అన్ని సెంటర్లకు వెళ్లిందా?
అన్ని సెంటర్లకు చేర్చాం. కానీ ఒక్కొక్కరు ఒక్కో సెంటర్‌లో ఉన్నారు. ఎవరికి వెళ్లిందో ఎవరికి వెళ్లలేదో అర్థం కాలేదు.

ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉర్దూ భాషలో జరిగిన సంభాషణ సారాంశం. దీంతో పాటు ఒక టీచరే జవాబులను పేపర్‌పై రాస్తున్న మరో వీడియో కూడా బయటికొచ్చింది. బుధవారం ఉదయం నుంచి సోషల్‌మీడియాలో ఈ ఆడియో, వీడియో వైరల్ అవుతున్నాయి.

నిబంధనలున్నా సరే..

నిరుడు కూడా పదో తరగతి ప్రశ్నపత్రాలు సెల్‌ఫోన్లల్లో ప్రత్యక్షమవ్వడంతో ఈ సారి అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాల వద్ద సెల్‌ఫోన్లను అనుమతించడం లేదు. దీంతో పలుచోట్ల ప్రశ్నలను తెల్లకాగితాల మీదనే రాసి బయటకు తీసుకొస్తున్నారని, ఆయా జవాబులను సంబంధిత ఉపాధ్యాయుల చేత రాయించుకొని విద్యార్థులకు పంపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్నా సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. పరీక్ష రోజున సబ్జెక్టు టీచర్లు పరీక్షాకేంద్రాల్లో ఉండకూడదని, విధుల్లో ఉన్న వారెవరూ పరీక్షా కేంద్రం దాటి బయటకు వెళ్లరాదనే నిబంధనలను ఖాతరు చేయకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

విద్యా - ఉద్యోగ సమాచారం

పాలిసెట్ మే 24కు వాయిదా

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పాలిసెట్ పరీక్ష వాయిదా పడింది. మే 17న జరగాల్సిన ఈ పరీక్షను పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మే 24కు వాయిదా వేశారు. రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ మే 13న జరగనున్నది. విద్యాశాఖ సిబ్బందే ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. పోలింగ్ స్టేషన్లు నిర్వహించే పాఠశాలలు, కళాశాలలనే పాలిసెట్ పరీక్ష కేంద్రాలుగా వినియోగించుకుంటారు. ఈ పరిస్థితుల్లో విద్యాశాఖ సిబ్బంది పోలింగ్ ముగిసిన వెంటనే పాలిసెట్ విధులకు హాజరు కావడం కుదరదు. పరీక్షాకేంద్రాల ఏర్పాటు కోసం.. పోలింగ్ స్టేషన్లుగా వినియోగించుకునే స్కూళ్లు, కాలేజీలను స్వాధీనం చేసుకోవడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ ఉన్నతాధికారులను సంప్రదించి వారి ఆమోదం మేరకు పరీక్ష వాయిదా నిర్ణయం తీసుకున్నట్టు సాంకేతిక విద్యామండలి కార్యదర్శి ఏ పుల్లయ్య తెలిపారు. ఏప్రిల్ 22 వరకు పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఆలస్య రుసుముతో ఏప్రిల్ 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. బుధవారం వరకు 19,740 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

సీఏ ఇంటర్, ఫైనల్ పరీక్ష తేదీల మార్పు

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ) : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) కీలక నిర్ణయం తీసుకొన్నది. సీఏ ఫౌండేషన్, ఇంటర్, సీఏ ఫైనల్ పరీక్షలను రీషెడ్యూల్ చేసింది. దీని ప్రకారం సీఏ ఇంటర్ గ్రూప్ -1 పరీక్ష మే 3, 5, 9 తేదీల్లో, గ్రూప్ -2 పరీక్ష మే 11, 15, 17 తేదీలో నిర్వహించనున్నారు. సీఏ ఫైనల్ గ్రూప్ - 1 పరీక్ష మే 2, 4, 8 తేదీల్లో, గ్రూప్ - 2 పరీక్ష మే 10, 14, 16న జరుగుతాయని ఐసీఏఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. మెంబర్స్ ఎగ్జామినేషన్, ఇంటర్నేషనల్ ట్యాక్సేషన్ -అసెస్‌మెంట్ పరీక్షను మే 14, 16 తేదీల్లో నిర్వహిస్తామని తెలిపింది. అభ్యర్థులు వివరాల కోసం https://www.icai.org వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయండి

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (టీపీడీపీఎంఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న టోకెన్లను విడుదల చేయాలని టీపీడీపీఎంఏ ప్రతినిధుల బృందం సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని బుధవారం కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి టోకెన్లు క్లియర్ చేయిస్తానని నరేందర్‌రెడ్డి తమకు హామీ ఇచ్చినట్టు నేతలు తెలిపారు. టీపీడీపీఎంఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి, డాక్టర్ యాద రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కల్‌దేవి పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కోశాధికారి శంకర్ తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

యూపీఎస్సీ - సీఎస్‌ఏటీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ) : యూపీఎస్సీ సీఎస్‌ఏటీ-2025 పరీక్షకు సన్నద్ధమయ్యే మైనార్టీ అభ్యర్థులు ఉచిత శిక్షణకు ఏప్రిల్ 12లోపు www.tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మొహమ్మద్ ఇలియాస్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఏప్రిల్ 28న జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని వెల్లడించారు. వివరాలకు 040-23240134ను సంప్రదించాలని సూచించారు.

'టెట్' జీవోలో స్వల్ప మార్పులు

- సమగ్ర నోటిఫికేషన్ విడుదల ఆలస్యం
- టీచర్లకు టెట్ తప్పనిసరి చేస్తూ ఇటీవలే తీర్పు ఇచ్చిన రాష్ట్ర హైకోర్టు
- తాజా నోటిఫికేషన్‌లో అవకాశం ఇవ్వాలంటూ టీచర్ల వేడుకోలు
- టెట్ నిబంధనలు మార్చక తప్పని స్థితి
- ప్రభుత్వ పరిశీలనలో సంబంధిత ఫైలు

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) సమగ్ర నోటిఫికేషన్ విడుదల ఆలస్యమయ్యే అవకాశం ఉన్నది. టెట్ నిర్వహణకు గతంలో జారీచేసిన జీవోలో మార్పులు చేయాల్సి రావడమే ఇందుకు కారణం. దీంతో ఒకట్రెండు రోజులు ఆలస్యంగా పూర్తి వివరాలను వెల్లడించే అవకాశాలున్నాయి. టెట్ నిర్వహణకు గతంలో రాష్ట్రప్రభుత్వం జీవో -36ను జారీచేసింది. అయితే ఈ జీవోలో 1-8వ తరగతుల బోధనకు కాబోయే టీచర్లకు మాత్రమే టెట్ నిర్వహిస్తామని విద్యాశాఖ పేర్కొన్నది. అయితే స్కూల్ అసిస్టెంట్, హెచ్ఎంల పదోన్నతులకు టెట్ తప్పనిసరిచేస్తూ ఇటీవలే హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో పదోన్నతులు కల్పించాలంటే టెట్ అర్హత అడ్డంకిగా మారింది. తాజాగా నిర్వహించే టెట్‌లో తమకు అవకాశం కల్పించాలని టీచర్లు కోరుతున్నారు. దీంతో టెట్ నిబంధనలు మార్చాల్సి ఉన్నది. దీంతో పాటు టెట్‌ను ఏటా డిసెంబర్, జూన్‌లో నిర్వహించాలని ఇటీవలే ప్రభుత్వం నిర్ణయించింది. జీవో -36లో టెట్‌ను ఏటా ఒకసారి నిర్వహిస్తామని పేర్కొన్నారు. దీనిని కూడా సవరించాల్సి ఉన్నది. ఇందుకు సంబంధించిన ఫైల్ ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ నేపథ్యంలోనే టెట్ ఇన్ఫర్మేషన్ బులిటిన్ విడుదల ఆలస్యమయ్యే అవకాశం ఉన్నదని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

27 నుంచే దరఖాస్తులు

గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. డీఎస్సీ కంటే ముందే టెట్ జరుగనున్న విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలోని సుమారు మూడు లక్షల మంది డీఎడ్, బీఎడ్ అభ్యర్థులకు ప్రయోజనం కలుగనున్నది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గత నెల 29న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. డీఎస్సీ రాతపరీక్షలను జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్ లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తు గడువు జూన్ 20 వరకు ఉన్నది.

వైద్యశాఖలో భారీ అవినీతి

- డీహెచ్‌తో డీఎంహెచ్‌వోలు కుమ్మక్కు
- చర్యలు తీసుకోకపోతే తీవ్ర నష్టం
- మంత్రి దామోదర రాజనర్సింహకు లంబాడీ హక్కుల పోరాట సమితి ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): వైద్యారోగ్యశాఖలో డీహెచ్ రవీందర్‌నాయక్ అండదండలతో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నదని లంబాడీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుగులోత్ రాజేశ్‌నాయక్ ఆరోపించారు. డీహెచ్‌తో కొందరు డీఎంహెచ్‌వోలు కుమ్మక్కై అవినీతికి బాటలు వేశారని, వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే తీవ్ర నష్టం తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను బుధవారం ప్రత్యేకంగా కలిసి ఫిర్యాదు చేశారు. డీఎంహెచ్‌వోలు జిల్లాల్లో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోకుండా డీహెచ్ కాపాడుతున్నారని ఆరోపించారు. డీఎంహెచ్‌వోల అవినీతిలో డీహెచ్ పాత్ర కూడా ఉన్నదని, ఇష్టారీతిలో డిప్యూటేషన్లు, వర్క్ ఆర్డర్లు ఇస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశాఖలో వర్క్‌ఆర్డర్లు, డిప్యూటేషన్లు రద్దయిన నేపథ్యంలో ఇతర ఆఫీసర్లంతా తిరిగి సొంత స్థానాల్లో రిపోర్టు చేసినా, వర్క్ ఆర్డర్‌పై ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా ఉన్న డాక్టర్ శిరీష మాత్రం సొంత పోస్టింగ్‌లోకి వెళ్లలేదని ఉదహరించారు. ఒరిజినల్ పోస్టు అధికారి తిరిగి కొత్తగూడెంకు వచ్చినా బాధ్యతలు అప్పగించకుండా డాక్టర్ శిరీష పెత్తనం చెలాయిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని వెంటనే శాఖాపరమైన ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సిద్దిపేటలో ఆందోళన చేస్తున్న ప్రజలు

విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలి

సిద్దిపేట పట్టణంలో స్థానికుల ఆందోళన

సిద్దిపేట, మార్చి 20: కరెంట్ సరఫరా లేక రెండు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సమస్య పరిష్కరించాలంటూ బుధవారం రాత్రి సిద్దిపేట పట్టణవాసులు పలువురు ఆందోళనకు దిగారు. ఈదురుగాలులు, వడగండ్ల వలకకల ఎల్లమ్మ టెంపుల్, 16వ వార్డులో విద్యుత్తు స్తంభాలు విరిగిపోయి కరెంటు సమస్య తలెత్తిందని తెలిపారు. పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, తాగునీరు రావడంలేదని, వెంటనే విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై విద్యుత్తు ఎస్ఈ మోహన్‌రెడ్డిని అడుగగా.. కరెంట్ స్తంభాలు పునరుద్ధరించామని, కొన్ని చోట్ల చెట్ల కొమ్మలు, ఇతర సమస్యల వల్ల సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని సరిచేస్తున్నామని తెలిపారు.

8వ పేజీ తరువాయి..

గ్రామం: గుండ్రాతిమడుగు			మండలం: కురవి		జిల్లా: మహబూబాబాద్
1	204	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.020234	వెంకయ్య కుమారుడు బుక్కా విశ్వానందం
2	204	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.010117	నారాయణ కుమారుడు గురిజాల వెంకటేశ్వర్లు
3	204	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.020234	పందిరి లచ్చయ్య మల్లయ్య కుమారుడు
4	204	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.060703	పందిరి లచ్చయ్య మల్లయ్య కుమారుడు
5	204	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.030351	నారాయణ కుమారుడు గురిజాల వెంకటేశ్వర్లు
6	204	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.025799	పందిరి లచ్చయ్య మల్లయ్య కుమారుడు
7	196	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.040468	గోగినేని దిలీప్ కుమార్ రాజారావు కుమారుడు
8	195	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.374333	గోగినేని దిలీప్ కుమార్ రాజారావు కుమారుడు
			మొత్తం	0.582239	
గ్రామం: ముల్కనూరు			మండలం: గార్ల		జిల్లా: మహబూబాబాద్
1	242	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.060703	సత్యనారాయణపురం శ్మశానవాటిక (దహన వేదిక)
2	242	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.222148	నర్రా వెంకటరత్నం నాగభూషణం కుమారుడు (యూకలిప్టస్ చెట్లు 35)
3	243	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.028737	దామినేని వెంకటరత్నం కోటేశ్వర్‌రావు కుమారుడు
			ఉపమొత్తం	0.311588	
గ్రామం: బయ్యారం			మండలం: బయ్యారం		జిల్లా: మహబూబాబాద్
1	852	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.070820	లోకుంట్ల గట్టు రాజయ్య కుమారుడు
2	852	ప్రభుత్వ	మెట్ట (డ్రై), వ్యవసాయం కానిది	0.060703	PWD రోడ్
3	851	ప్రభుత్వ	మెట్ట (డ్రై), వ్యవసాయం కానిది	0.161874	PWD రోడ్
4	848	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.005059	చల్లగుండ్ల శ్రీనివాసరావు రాంచంద్రయ్య కుమారుడు
5	848	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.010117	చల్లగుండ్ల ఉపేంద్ర వీరయ్య భార్య
6	848	ప్రభుత్వ	మెట్ట (డ్రై), వ్యవసాయం కానిది	0.141639	PWD రోడ్
7	855	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.005059	ముదిరెడ్డి వేరారెడ్డి వెంకటప్పయ్య కుమారుడు
8	539	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.010117	పాండవుల మధు లింగయ్య కుమారుడు (మామిడి చెట్టు 1)
9	539	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.050586	పాండవుల కృష్ణ లింగయ్య కుమారుడు (మామిడి చెట్లు 3)
10	539	ప్రభుత్వ	మెట్ట (డ్రై), వ్యవసాయం కానిది	0.005059	కార్ట్ ట్రాక్
11	539	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.200427	"యారలగడ హనుమంత ప్రసాద్ శివ రామకృష్ణయ్య కుమారుడు (యూకలిప్టస్ చెట్లు 65)"
12	539	ప్రభుత్వ	తారి (మాగాణి), వ్యవసాయం	0.020234	వాగు (నాల)
13	538	పట్టా (ప్రైవేట్)	మెట్ట (డ్రై), వ్యవసాయం	0.040468	గొల్లపల్లి సుశీల రాంబాబు భార్య (యూకలిప్టస్ చెట్లు 20)
			మొత్తం	0.782160	
			సంపూర్ణ మొత్తం	30.626880	

భూ సేకరణ & కాంపిటెంట్ అథారిటీ
రెవెన్యూ డివిజనల్ అధికారి, మహబూబాబాద్.

వచ్చే ఏడాది కలరా వ్యాక్సిన్

- హైదరాబాద్ కేంద్రంగా మరో వ్యాక్సిన్ ఉత్పత్తి
- ఓరల్ వ్యాక్సిన్ టెక్నాలజీని దక్కించుకున్న బయాలాజికల్-ఈ ఫార్మా కంపెనీ
- ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌తో ఒప్పందం

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కేంద్రంగా మరో కీలక వ్యాక్సిన్ ఉత్పత్తి కానున్నది. నోటి ద్వారా కలరా నిర్మూలనకు అవసరమైన వ్యాక్సిన్ టెక్నాలజీని అంతర్జాతీయ ఫార్మా సంస్థ ఇంటర్నేషనల్ వ్యాక్సిన్ ఇన్‌స్టిట్యూట్ స్థానిక బయాలాజికల్-ఈ ఫార్మా కంపెనీకి అప్పగించింది. వచ్చే ఏడాది నుంచి ఇక్కడ ఓరల్ కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కానున్నది. ఇప్పటికే కరోనా వ్యాక్సిన్ తయారీతో అంతర్జాతీయ ఫార్మా ఉత్పత్తి కేంద్రంగా హైదరాబాద్ గుర్తింపు సాధించింది. తాజా ఒప్పందంతో కలరా వ్యాక్సిన్ ప్రపంచానికి అందించే మరో అవకాశాన్ని దక్కించుకొని క్యాపిటల్ సిటీ ఆఫ్ ఫార్మాగా హైదరాబాద్ నిలువబోతున్నది. భారత్‌తోపాటు రిపబ్లిక్ ఆఫ్ కొరియా, బంగ్లాదేశ్, సౌతాఫ్రికా వంటి దేశాలు కూడా ఈ వ్యాక్సిన్ ఉత్పత్తి చేయనుండగా, హైదరాబాద్ వేదికగా తయారుచేసిన వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థకు హైదరాబాద్ తొమ్మిది రకాల వ్యాక్సిన్లను అందిస్తుండగా, తాజా ఒప్పందంతో మరో వ్యాక్సిన్‌ను సరఫరా చేయబోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఎదురైన పోటీని నిలదొక్కుకొని ఈ అవకాశం దక్కించుకున్నామని, ప్రాణాంతక కలరా నిర్మూలనలో బయాలాజికల్ ఈ భాగస్వామ్యం కావడం, ఫార్మా రంగంలో తమ బాధ్యతను మరింత పెంచిందని, సురక్షితమైన విధానంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించడమే లక్ష్యంగా తాము కృషి చేస్తామని ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మహిమ దాట్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఢిల్లీ నుంచి అక్రమంగా మందులు

హోల్ సేల్ మెడికల్ షాపులపై డీసీఏ దాడులు

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ నుంచి అక్రమంగా మందులు తెచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్న పలు దుకాణాలపై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు దాడులు చేశారు. ఎలాంటి బిల్లులు లేకుండా మందులు తెచ్చి 40 శాతం డిస్కౌంట్‌లో ఇంజక్షన్లు అమ్ముతున్నట్టు గుర్తించారు. మొత్తం 6 హోల్‌సేల్ మెడికల్ షాపులపై కేసు నమోదు చేసి రూ.51 లక్షల విలువైన మందులను సీజ్ చేశారు. సికింద్రాబాద్‌లోని దుర్గా హబ్ మెడికల్ షాప్, ఉప్పల్‌లోని శ్రీతిరుమల ఫార్మా మెడికల్ షాప్, సుల్తాన్‌బజార్‌లోని శ్రీపరాస్ మెడికల్ ఏజెన్సీస్, నాగోల్‌లోని శ్రీగణేశ్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, కాప్రాలోని శ్రీరాజరాజేశ్వర డిస్ట్రిబ్యూటర్స్, కాచిగూడలోని శ్రీబాలాజీ ఏజెన్సీస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌లో సలాం బిన్ మహ్మద్ మిస్రీ ఇంటిపై దాడి చేసిన డీసీఏ అధికారులు.. ఎలాంటి లేబుల్ లేని 50 ఇంజక్షన్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఆక్సిటోసిన్ ఉన్నట్టు గుర్తించిన అధికారులు వీటిని అక్రమంగా పశువులకు వినియోగిస్తున్నట్టు తెలుసుకొని స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల కేంద్రంలో డీసీఏ అధికారులు గోదాంపై దాడులు చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన రూ.23 లక్షల విలువైన మందులను సీజ్ చేశారు.

వైద్యారోగ్యశాఖలో 5,348 కొత్త పోస్టులు

భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం.. జీవో విడుదల

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని వివిధ విభాగాల్లో మొత్తం 5,348 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఈ నెల 16న ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి జీవో విడుదల చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ జీవో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. దీంతో సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 'మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ద్వారా ఈ పోస్టులను నేరుగా భర్తీ చేయనున్నట్టు జీవోలో పేర్కొన్నారు. ఇందుకోసం వెంటనే చర్యలు చేపట్టాలని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించారు. నియామక ప్రక్రియలో భాగంగా రిజర్వేషన్లు తప్పకుండా పాటించాలని, లోకల్ క్యాడర్ వారీగా ఖాళీలను ప్రకటించాలని, రోస్టర్ పాయింట్లు పాటించాలని, వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదేశించారు. ఖాళీ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో 575, డ్రగ్ కంట్రోల్ అండ్ అడ్మినిస్ట్రేషన్‌లో 11, ఆయూష్‌లో 26, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ విభాగంలో 34, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో 3,235, తెలంగాణ వైద్య విధాన పరిషత్తులో 1,255, ఎంఎన్‌జే ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ అండ్ రీజినల్ సెంటర్‌లో 212 ఉద్యోగాలు ఉన్నట్టు వివరించారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

No.Pub/8/Empanelment of Advt. Agencies/2024
Date: 20.03.2024
SCR-2024లో అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీల జాబితా రూపొందించుట కొరకు ప్రకటన

PUB/0296

దక్షిణ మధ్య రైల్వే (SCR)దాని అడ్వర్‌టైజింగ్/ పబ్లిసిటీ అవసరాల కోసం అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీల జాబితా రూపొందించుటకు ఉద్దేశిస్తోంది. తదనుగుణంగా SCRలో జాబితా రూపొందించుట కొరకు అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఎంపిక చేసిన అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీల ప్యానల్ ఎంప్యానల్‌మెంట్ తేదీ నుండి రెండు సంవత్సరాల కాలవ్యవధి కొరకు చెల్లుబాటులో ఉంటుంది. జాబితా రూపొందించిన మీదట ఈ అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలు (a) క్రియేటివ్ పబ్లిసిటీ క్యాంపెయిన్‌లు (b) భారత దేశమంతటా వివిధ ప్రదేశాల వద్ద వివిధ భాషలలో DAVP రేట్లతో వివిధ వార్తా పత్రికలు/ పబ్లికేషన్‌లకు ప్రకటనలు (డిస్‌ప్లే మరియు టెండరు ప్రకటనలు) విడుదల చేయుట మరియు (c) డాక్యుమెంట్‌లో జతపరిచిన నియమనిబంధనలలో నిర్దేశించిన ఇతర అనుబంధ సేవలకు సంబంధించిన రైల్వే పనులను నిర్వహించవలసిన అవసరం ఉంటుంది.

దరఖాస్తుదారు అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలు దక్షిణ మధ్య రైల్వే-2024లో అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీల జాబితా రూపొందించుట కొరకు డాక్యుమెంట్‌లో జతపరిచిన నియమ నిబంధనలలో నిర్దేశించిన విధంగా మూల్యాంకనం కోసం ప్రజెంటేషన్ ఇస్తూ మరియు సృజనాత్మకతను దాఖలు చేస్తూ మరియు వారు దరఖాస్తుతోసహ కోరబడిన ధృవీకృత డాక్యుమెంట్లను దాఖలు చేస్తూ అర్హత ప్రమాణాలన్నింటినీ నెరవేర్చాలి.

దక్షిణ మధ్య రైల్వే-2024లో అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీల జాబితా రూపొందించుట కొరకు డాక్యుమెంట్‌లో జతపరిచిన నియమ నిబంధనలతో సహ కవరింగ్ లెటర్‌ను దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్-**www.scr.indianrailways.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

GST@18%తో దరఖాస్తు ధర రూ. 5,900/- (రూపాయలు ఐదు వేల తొమ్మిది వందలు మాత్రమే) మరియు అది వాపసు రానిది. దరఖాస్తు ఫారం ధరను దరఖాస్తుతోపాటు సికింద్రాబాద్ వద్ద చెల్లింపబడేలా ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ పేరున షెడ్యూల్డ్/జాతీయ బ్యాంక్‌పై తీసిన బ్యాంక్ డ్రాఫ్ట్ రూపంలో తప్పనిసరిగా దాఖలు చేయాలి. లేని యెడల దరఖాస్తు వెంటనే తిరస్కరించబడుతుంది.

దరఖాస్తుదారు ఏజెన్సీలు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే) బయానా (EMD)ను సికింద్రాబాద్ వద్ద చెల్లింపబడేలా ఏదేని షెడ్యూల్డ్/జాతీయ బ్యాంకుపై తీసిన బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా గానీ లేదా క్యాష్ ఆఫీస్ వద్ద నగదులోగానీ ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్, దక్షిణ మధ్య రైల్వే పేరున తప్పనిసరిగా దాఖలు చేయాలి మరియు ఒరిజినల్ నగదు రశీదును దరఖాస్తుతోపాటు జతపరచవలెను. లేని యెడల దరఖాస్తు వెంటనే తిరస్కరించబడుతుంది.

దక్షిణ మధ్య రైల్వే-2024లో అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీల జాబితా రూపొందించుట కొరకు డాక్యుమెంట్‌లో జతపరచిన నియమనిబంధనలలో తెలిపిన విధంగా ఆవశ్యక మద్దతునిచ్చు డాక్యుమెంట్లతో సహా తగు విధంగా పూర్తి చేసిన నిర్దిష్ట నమూనాలోని దరఖాస్తును 'చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, దక్షిణ మధ్య రైల్వే, 3వ అంతస్తు, రైల్ నిలయం, సికింద్రాబాద్-500025' చిరునామాకు సీల్డ్ కవరులో అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలచే దాఖలు చేయబడాలి.

గమనిక: అన్ని విధాల పూర్తి చేసిన దరఖాస్తులను చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, దక్షిణ మధ్య రైల్వే, 3వ అంతస్తు, రైల్ నిలయం, సికింద్రాబాద్-500025 వారి కార్యాలయంలో వుంచిన దరఖాస్తు బాక్స్‌లో 15-04-2024న 14.30 గం.వరకు వేయవలెను.

ముఖ్యమైన తేదీలు మరియు సమయములు దిగువ విధంగా ఉన్నవి:

ప్రి-బిడ్ సమావేశం	CPRO కార్యాలయంలో 08-04-2024న 15.00 గం.కు
SCR అధికారిక వెబ్‌సైట్ అనగా www.scr.indianrailways.gov.in నుండి దరఖాస్తు ఫారాల డౌన్‌లోడింగ్ కొరకు చివరి తేదీ	15-04-2024న 10.00 గంటల వరకు
దరఖాస్తుల స్వీకరణ తేదీ & సమయం:	15-04-2024న 14.30 గంటల వరకు
దరఖాస్తు బాక్స్ తెరుచు తేదీ & సమయం:	15-04-2024న 15.00 గంటలకు

నిర్దిష్ట తేదీ మరియు సమయం తర్వాత స్వీకరించిన దరఖాస్తులు అంగీకరించబడవు. ఏ విధమైన, ఏదేని ఆలస్యం కొరకు దక్షిణ మధ్య రైల్వే బాధ్యత వహించదు.

A0375 **చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, దక్షిణ మధ్య రైల్వే**